తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

www.siddipetpower.com

మంగళవారం 04-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 45 వెల : 06 రూ

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది



- కేంద్రమంత్రితో పలు అంశాలను చర్చించామన్న ముఖ్యమంత్రి
- ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పిన రేవంత్ రెడ్డి

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేంద్రమంత్రితో పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. కృష్ణా బేసిన్ నుండి ఏపీ ఎక్కువ నీటిని తీసుకుంటోందని ఆరోపించారు. ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై కూడా అభ్యంతరం తెలిపామని వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణకు సంబంధించి గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు.కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్తులో గోదావరి జలాల విషయంలోనూ వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడు కానీ అన్ని సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు.

## నల్గొండ నుచ్చి శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్ నుండి మల్కా కొమురయ్య గెలుపు






తెలంగాణలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ, బీజేపీ మద్దతిచ్చిన అభ్యర్థులు గెలుపొందారు. నల్గొండ–ఖమ్మం–వరంగల్ పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్–మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్ ఎన్నికల్లో మల్కా కొమురయ్య విజయం సాధించారు. మల్కా కొమురయ్యకు బీజేపీ మద్దతు పలికింది. శ్రీపాల్ రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో విజయం సాధించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టారు. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్లతో సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిపై శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. బీజేపీ మద్దతు పలికిన మల్కా కొమురయ్యకు 12,959 మొదటి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. ఆయన పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిపై విజయం సాధించారు. విజయం సాధించేందుకు 12,081 ఓట్లుగా అధికారులు నిర్ధారించారు. మల్కా కొమురయ్యకు 12,959 ఓట్లు వచ్చాయి.

## బీఆర్ఎస్ నేతకు ఆర్థికసాయం చేసిన కేసీఆర్

- అనారోగ్యంతో బాధపడుతున్న సుబ్బారావు
- సుబ్బారావును ఫామ్ హౌస్ కు ఆహ్వానించిన కేసీఆర్
- పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ అధినేత



బీఆర్ఎస్ నేత దోకుపర్తి సుబ్బారావుకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ అండగా నిలిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సుబ్బారావును ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ కు కేసీఆర్ ఆహ్వానించారు. ఈ క్రమంలో తన భార్యతో కలిసి ఫామ్ హౌస్ కు సుబ్బారావు వెళ్లారు. ఈ సందర్భంగా సుబ్బారావు యోగ క్షేమాలను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వైద్య ఖర్చుల కోసం రూ. 10 లక్షల చెక్ ను సుబ్బారావుకు అందించారు. కేసీఆర్ సాయంపై సుబ్బారావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కోసం సుబ్బారావు ఎంతో కృషి చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరించేవారు. గతంలో కేసీఆర్ ఏ1గా ఉన్న ఓ కేసులో సుబ్బారావు ఏ2గా ఉండటం గమనార్హం

## అక్రమ హోర్డింగులపై హైడ్రా కమిషనర్ కీలక ఆదేశాలు

- అనుమతులు లేని హోర్డింగులను తొలగించాలని ఆదేశం
- ఆదివారంలోగా యాడ్ ఏజెన్సీలే స్వయంగా తొలగించాలన్న హైడ్రా కమిషనర్
- తొలగింపులో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టీకరణ



హైదరాబాద్ నగరంలోని అక్రమ హోర్డింగులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అనుమతులు లేని ప్రకటనల హోర్డింగులను తొలగించాలని ఆదేశించారు. అనుమతులు లేని హోర్డింగులను యాడ్ ఏజెన్సీలే స్వయంగా తొలగించాలని స్పష్టం చేశారు.అనుమతులు లేని హోర్డింగులను తొలగించేందుకు వచ్చే ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్లు యాడ్ ఏజెన్సీలకు తేల్చి చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించి ఏర్పాటు చేసిన హోర్డింగులను ఆ తర్వాత హైడ్రా తొలగిస్తుందని స్పష్టం చేశారు. అక్రమ హోర్డింగుల తొలగింపులో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు.

## రేవంత్ తప్పిదాల వల్లే ఆర్థిక సంక్షోభం..

- జీఎస్టీ వసూళ్లు తగ్గడంపై కేటీఆర్ విమర్శలు
- కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదకారి అని కేటీఆర్ ఆగ్రహం



గత ఏడాది పది శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు ఒక్క శాతం వృద్ధికి పడిపోయాయన్న కేటీఆర్. చెత్త నిర్ణయాలతో ఆర్థిక రంగంలో విధ్వంసం జరిగిందన్న కేటీఆర్. తెలంగాణలో జీఎస్టీ రాబడులు తగ్గడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదకారి అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఏడాది క్రితం చెప్పిందే ఈరోజు అక్షరాలా నిజమైందని అన్నారు. గత ఏడాది పది శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటు అన్నారు. చెత్త నిర్ణయాలతో తెలంగాణ ఆర్థిక రంగంలో విధ్వంసం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం అని ఆయన అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని అన్నారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి ముఖ్యమంత్రి రాసుకునే చీకటి చరిత్ర ఇదేనా? అని ధ్వజమెత్తారు.

## ముఖ్యమంత్రి మార్పు ఖాయం

- తెలంగాణలో కాంగ్రెస్ ఇంఛార్జి మారారన్న మహేశ్వర్ రెడ్డి
- ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్య




డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం. తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మారారని, ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఇంఛార్జిగా రాహుల్ గాంధీ టీమ్ నుండి పెట్టినట్లు చెప్పారు.ముఖ్యమంత్రి మార్పు మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించినట్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి మార్పు కోసం ఆమె కిందిస్థాయి నుండి సిద్ధం చేస్తున్నారని తెలిపారు. రాబోయే డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే తాను మరో పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి ఇటీవల వనపర్తి సభలో అన్నారని, కానీ ఆయనకు ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే ఢిల్లీ నుండి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం అవసరమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాడి తప్పిందని, మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందని ఆయన అన్నారు. ఏ మంత్రి కూడా ముఖ్యమంత్రిని ఖాతరు చేయడం లేదని విమర్శించారు.

# రాజీమార్గం... రాజమార్గం..

- ఈనెల 8వ తేదీన జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. స్వాతి రెడ్డి




సిద్ధిపేట పవర్ దినపత్రిక: కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో ఉచితంగా కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. స్వాతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 8వ తేదీన జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కోర్టులోని తన ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ ద్వారా అవసరమైన వారికి ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 8వ తేదీన శనివారం దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని తెలిపారు. దానిలో భాగంగా సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కృతంగా ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ చక్కని మార్గం చూపిస్తుందని అన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా భార్యాభర్తల విడాకుల కేసును మినహాయించి మిగతా ప్రతి ఒక్క సివిల్ కేసును రాజీ చేసుకోవడానికి వీలుంటుంది అలాగే నిర్దేశించిన కొన్ని క్రిమినల్ కేసులను కూడా రాజి ద్వారా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం నిర్వహించిన లోక్ అదాలత్ లో 5505 కేసులను మొత్తం 25 వేల కేసులను పరిష్కరించడం జరిగింద, లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని అన్నారు. ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ లో కక్షిదారులు అధికంగా పాల్గొని రాజి మార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

# అధికారం పోగానే రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న హరీష్ రావు

- స్వంత నియోజక వర్గంలో నీటి మంత్రిగా ఉండి కూడా కాలువలు తవ్వించని వైనం
- పంటలు ఎండుతు, దిక్కుతోచని స్థితిలో నియోజక వర్గ రైతులు
- పట్టించుకోకుండా రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్న హరీష్ రావు
- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్




సిద్ధిపేట నియోజకవర్గంలో పంటలు ఎండుతు దిక్కు తోచని స్థితిలో రైతులు ఉంటే పట్టించుకోకుండా స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ,ఇతర నియోజకవర్గాలలో రైతులపై మొసలి కన్నీరు కార్చటం సిగ్గుచేటని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ విమర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నీరు ఇవ్వటం లేదని ,రైతులవద్ద మొసలి కన్నీరు కార్చటం హరీష్ రావ్ దిగజారుడు తనానికి నిదర్శనం అని అన్నారు. సిద్దిపేట నియోజక వర్గం లో రెండు డ్యాంలు రంగనాయక సాగర్ ,అన్నపూర్ణ పోచమ్మ సాగర్ ఉన్నప్పటికీ పది సంవత్సరాలు నీటి పారుదల శాఖ మంత్రిగా ఉండి చెరువులు ,కుంటలకు నీరు చేరే విధంగా కాలువలు తవ్వకుండా కాలయాపన చేసి ,నియోజకవర్గ రైతుల ఉసురు తీస్తున్నాడని మండిపడ్డారు .నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన స్వంత నియోజక వర్గంలో కాలువలు తావ్వివకుండా ,పనిచేయని నీకు రైతుల గురుంచి మాట్లాడే అర్హత లేదన్నారు. నీటి పారుదల శాఖా మంత్రిగా ఉండి ప్రాజెక్టులు నిర్మిస్తే ,కమిషనులకు కక్కుర్తి పడి నాసిరకం పనులు చేయటంతో ప్రాజెక్టులు కూలిపోయాయన్నారు. మొదలు స్వంత నియోజకవర్గంలో రైతులను ఆదుకొనుటకు అన్ని చెరువులకు , కుంటలకు నీరు వచ్చేవిదంగా కృషిచేసి ,పంటలు ఎండకుండా చూస్తూ ,ఇతర నియోజకవర్గాలలో రాజకీయాలు చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి పై ,కాంగ్రెస్ పార్టీ పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం కడుపకుండా,స్వంత నియోజకవర్గ రైతులను పట్టించుకోవాలని హితువు పలికారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో రివ్యూ చేసి కాలువలు తవ్వే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని,రైతుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ కృషిచేస్తున్నయన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొరిమి రాజు ,బర్ల స్వామి ,మందపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి గెలుపు



కరీంనగర్–ఆదిలాబాద్–మెదక్–నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందారు.మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఆయన విజయం సాధించారు. మరోవైపు,నల్గొండ–వరంగల్–ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి(పీఆర్టీయూ) విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో ఈయన గెలుపొందారు.

# ఒకరి దారుణ హత్య



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట మండలం లోడ్పల్లి గ్రామానికి చెందిన గుర్లె లలీత గణేష్ 32 స అనే మహిళను హత్య చేసి వారి పత్తి చేనులో పడేసి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

## జరుగు (43) కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు



సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపిఎస్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ గారు తేదీ: 05-03-2025 నుండి 25-03-2025 వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న (43) పరీక్ష కేంద్రల వద్ద 163 2023 సెక్షన్ విదించనైనది, తేది 05-03-2025 నుండి 25-03-2025 వరకు ఉదయం 07:00 నుండి మధ్యాహ్నం 2:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

# హరీష్ రావు ఎఫెక్ట్...

- మొదలైన సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు..
- సన్ ఫ్లవర్ రైతుల కష్టాలపై నిన్న ముఖ్యమంత్రికి హరీష్ రావు లేఖ.. తక్షణమే దిగొచ్చిన సర్కార్..
- హరీష్ రావు లేఖతో రైతులకు దక్కిన గిట్టుబాటు ధర




పొద్దు తిరుగుడు పంట దిగుబడి ప్రారంభమైనప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై నిన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. మద్దతు ధర రూ . 7280 ఉంటే కొనుగోలు కేంద్రాలు లేక రైతులు రూ. 5500 నుండి రూ. 6000 వరకు దళారులకు విక్రయిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఒక క్వింటాలుకు 1000 రూపాయల చొప్పున నష్టపోతున్న రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హరీష్ రావు గారు హెచ్చరించారు. ఆయన లేఖపై అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చింది. ఈరోజు మార్కెట్ యార్డులలో సన్ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నిన్నటి వరకు దళారులకు విక్రయించిన రైతులు నేడు రూ. 7280 రూపాయలకు మద్దతు ధర పొందేలా హరీష్ రావు గారు కృషి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సన్ఫ్లవర్ పంట సాగు చేస్తున్న రైతులంతా ఈ పరిణామంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రాణాలు తీసిన ప్రియుడు



ఈ మధ్య కాలంలో వివాహేతర సంబంధాలు చాలా ఎక్కువ అయిపోతున్నాయి. వాటి కారణంగా పచ్చటి కాపురాల్లో చిచ్చులే కాకుండా కొన్ని సార్లు జీవితాలే బలవుతున్నాయి. తాజాగా వివాహేతర సంబంధం ఓ మహిళ ప్రాణాలు తీసింది. చక్కగా భర్త, పిల్లలు ఉన్న ఆమె జీవితంలోకి స్నేహం పేరుతో ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత వివాహేతర సంబంధంగా మారి.. చివరి ఆమె ప్రాణాలు తీసే కాల యముడు కూడా అతనే అయ్యాడు.అన్యాయంగా మహిళను చంపి హంతకుడిగా మారాడు. విజయవాడ నిడమనూరు కావ్య రెయిన్‌బో హాస్పిటల్ లో గతంలో ఆయా గా పని చేసింది. సమయంలోనే నిడమానూరుకు చెందిన వాసు అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త స్నేహంగా, ఆ తర్వాత ప్రేమగా మారింది. తరువాత కొంతకాలం ఫోన్లో మాట్లాడుకుంటూ అప్పుడప్పుడు కలుస్తుండేవారు. ఈ విషయం కావ్య భర్త ప్రకాష్‌కు తెలిసిందే. భార్య చేస్తున్న ఈ పనికి ఎంతో బాధపడిన ప్రకాష్.. ఇలా చేయడం సరికాదని, ఇకనైనా మంచిగా ఉండాలంటూ ఆమెను మందలించి, ఆ హాస్పిటల్లో ఆయా ఉద్యోగం మాన్పించి ఇంటి వద్దే ఉంచాడు. కొన్ని రోజులు బాగానే ఉన్నా.. మళ్లీ ప్రియుడు వాసు తరచూ ఫోన్లు చేస్తూ.. తనతో ఫోన్లో మాట్లాడాలని, వివాహేతర బంధం కొనసాగించాలని ఒత్తిడి తెచ్చాడు. అయితే భర్త భయంతో ఆమె వాసును దూరం పెట్టడంతో ఈ విషయంలో తీవ్రంగా ఆగ్రహించిన వాసు అనేకు మార్లు నాతో ఫోన్ మాట్లాడమని లేకుంటే చంపేస్తానని బెదిరించాడు. ఇక చివరికి ఆదివారం అంటే మార్చ్ 2, 2025 తెల్లవారు జామున ప్రకాష్ ఇంట్లో లేని సమయంలో కావ్య ఇంటికి వెళ్లాడు వాసు. నీతో కాస్త ఏకాంతంగా మాట్లాడలని, ఆమెను బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత కొద్ది సేపటికి ఏమైందో ఏమో కానీ, ఆమె మెడకు చున్నీతో గట్టిగా బిగించి, చంపేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనపై మృతురాలి భర్త ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు